**Registered No. HSE/49** **[Price :Rs. 0-90 Paise.**

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 3] HYDERABAD, MONDAY, JUNE 23, 2014.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd June, 2014.

### L.A. BILL No. 3 OF 2014.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF SUPER-ANNUATION) ACT, 1984.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-fifth Year of the Republic of India, as follows:-

**Short title and commencement.**

1. (1) This Act may be called the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Act, 2014.

(2) It shall be deemed to have come into force on the 2nd June, 2014.

**Amendment of section 3 (Act 23 of 1984).**

2. In the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984, (hereinafter referred to as principal Act) in section 3,-

(1) for sub-section (1), the following sub-section shall be substituted, namely,-

"(1) Every Government employee shall retire from service on the afternoon of the last day of the month in which he attains the age of sixty years."

(2) In sub-section (3), under Explanation II, in clause (a), for the words "fifty eight or sixty years, as the case may be", the words "sixty years" shall be substituted.

(3) in sub-section (4), in clause (a), for the words "fifty eight years", the words "sixty years", shall be substituted.

**Insertion of section 3A.**

3. In the principal Act, after section 3 so amended, the following new section shall be inserted, namely,-

" Savings 3A. subject to the provisions of section 3,-

**Central Act 6 of 2014.**

(1) A Government employee belonging to the State Cadre/Multi-zonal Cadre and who by general or specific order of the Government of India under sub-section

(1) of section 77 of the Andhra Pradesh Reorganisation Act, 2014, and serving provisionally in connection with the affairs of the State of Telangana, and if he is finally allotted to the State of Andhra Pradesh by the Government of India under sub-section (2) of section 77 of the said Act, 2014 shall be deemed to be continuously serving in the State of Andhra Pradesh.

(2) A Government employee belonging to the State Cadre / Multi-zonal Cadre falling in the territories of both the States of Andhra Pradesh and the State of Telangana, who by a general or a specific order of the Government of India under sub-section (1) of section 77 of the said Act, 2014, is serving provisionally and retires on attaining the age of fifty eight years and on his final allotment, subsequently to the State of Andhra Pradesh by the Government of India under sub-section (2) of section 77 of the said Act but before attaining the age of sixty years, shall be re-inducted into service / post with effect from the date of his final allotment to the State of Andhra Pradesh without break in service:

Provided that an employee who attained the age of sixty years before the final allotment to the State of Andhra Pradesh by the Government of India, the service rendered in the State of Telangana till the date of his retirement shall be considered notionally as if, he has rendered service in the State of Andhra Pradesh for the purpose of calculation of his pensionary benefits.

(3) The service conditions of the employee of State Cadre / Multi-zonal Cadre working provisionally in the State

of Andhra Pradesh and finally allotted by the Government of India under sub section (2) of section 77 of the said Act, 2014 to the State of Telangana shall be governed by the relevant laws / rules of the State of Telangana on such final allotment".

## STATEMENT OF OBJECTS AND REASONS

According to the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984, every Government servant in the superior service retires from his / her duties on attaining the age of fifty eight years now. There is a significant improvement in the average life expectancy when compared to that of 1984. As per the World Health Organisation, the global average life expectancy in the year of 2009 is 68 years and the average Indian life expectancy is 65 years. The age of retirement of the Central Government employees was raised from 58 to 60 years in the year 1998 by the Union Government. The age of superannuation to the Last Grade employees in the State Government service is sixty years.

In view of the above and consequent on the reorganisation of the State of Andhra Pradesh in accordance with the provisions of the Andhra Pradesh Reorganisation Act, 2014, the Government of Andhra Pradesh felt it necessary to utilise the services of senior employees in view of their experience and expertise. Accordingly, Government of Andhra Pradesh have decided to enhance the age of superannuation of the State Government employees from fifty eight years up to the attaining the age of sixty years by amending the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 suitably.

This Bill seeks to give effect to the above decision.

**NARA CHANDRABABU NAIDU,**
Chief Minister.

F-2

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014, after it is passed by both the Houses of the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU,**
Chief Minister.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 జూన్, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2014 లోని 3వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును. సంగ్రహ నామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2014 జూన్ 2వ తేదీన అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984లోని, 3వ పరిచ్ఛేదములో,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ. (1984లోని 23వ చట్టము)

(1) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-

"(1) ప్రతి ప్రభుత్వోద్యోగి తాను అరవై సంవత్సరములు వయస్సు పూర్తి చేసిన మాసములో చివరి రోజు సాయంత్రం ఉద్యోగము నుండి పదవీ విరమణ చేయవలెను.".

(2) ఉప-పరిచ్ఛేదము (3)లోని 2వ వివరణ క్రింద ఖండము (ఎ)లో, "యాభై ఎనిమిది లేదా సందర్భానుసారముగా అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (4)లోని ఖండము (ఎ)లో, "యాభై ఎనిమిది సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

3-ఏ అను పరిచ్ఛేదమును చొప్పించుట.

3. ప్రధాన చట్టములోని, ఆ విధముగా సవరించిన 3వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"మినహాయింపులు| 3-ఏ. 3వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి,-

2014లోని 6వ కేంద్ర చట్టము.

(1) రాష్ట్ర కేడరు/మల్టీ జోనలు కేడరుకుచెంది మరియు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014, యొక్క 77వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద భారత ప్రభుత్వపు సాధారణ లేదా నిర్దిష్ట ఉత్తర్వు ద్వారా తెలంగాణా రాష్ట్ర వ్యవహారములకు సంబంధించి తాత్కాలికముగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి, సదరు చట్టము, 2014 యొక్క 77వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద భారత ప్రభుత్వముచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు అతను తుదిగా కేటాయించబడిన యెడల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నిరంతరంగా పనిచేస్తున్నట్లుగా భావించ బడవలెను.

(2) ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ఉభయ రాష్ట్రముల యొక్క ప్రాంతముల క్రిందకు వచ్చు రాష్ట్ర కేడరు/మల్టీ-జోనలు కేడరుకు చెంది, సదరు చట్టము, 2014 యొక్క 77వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద భారత ప్రభుత్వపు సాధారణ లేదా ఒక నిర్దిష్ట ఉత్తర్వు ద్వారా తాత్కాలికముగా పనిచేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి, యాభై ఎనిమిది సంవత్సరముల వయస్సు వచ్చిన తర్వాత పదవీ విరమణ చేసినపుడు, మరియు సదరు చట్టము యొక్క 77వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద తదనంతరం భారత ప్రభుత్వముచే అతనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు తుది కేటాయింపు చేసిన మీదట, అయితే, అరవై సంవత్సరముల వయస్సు రాకముందే, సర్వీసులో అంతరాయం కలుగకుండ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు అతడు తుదికేటాయింపు చేయబడిన తేదీ నుండి ఉద్యోగము/పదవిలోకి తిరిగి తీసుకొనబడవలెను:

అయితే, భారత ప్రభుత్వముచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు తుది కేటాయింపు చేయబడుటకు ముందు అరవై సంవత్సరములు వయస్సు వచ్చిన ఉద్యోగి, అతని యొక్క పదవీ విరమణ తేదీ వరకు తెలంగాణా రాష్ట్రములో చేసిన సర్వీసును అతని యొక్క పింఛను ప్రయోజనములను లెక్కకట్టు నిమిత్తం, అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సర్వీసు చేసినాడనే అభిప్రాయముతో చూడవలెను.

(3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో తాత్కాలికముగా పనిచేస్తూ మరియు సదరు చట్టము, 2014 యొక్క 77వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(2) క్రింద భారత ప్రభుత్వముచే తెలంగాణా రాష్ట్రమునకు తుదిగా కేటాయించబడిన రాష్ట్ర కేడరు/మల్టీ-జోనలు కేడరు ఉద్యోగి యొక్క సేవా నిబంధనలు అట్టి తుది కేటాయింపు మీదట తెలంగాణా రాష్ట్రము యొక్క తత్సంబంధిత శాసనములు/నియమములనే వర్తింప చేయవలెను.".

F-3

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984ను అనుసరించి ఉన్నత స్థాయిలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఇప్పుడు ఉన్న యాభై ఎనిమిది సంవత్సరముల వయస్సు వచ్చిన మీదట అతను/ఆమె తన విధుల నుండి పదవీ విరమణ చేయవలసి ఉన్నది. 1984 సంవత్సరముతో పోల్చినపుడు ఇటీవలి కాలంలో సగటు జీవన ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది. 2009లో ప్రపంచ జనాభా సగటు జీవన ఆయుర్దాయం 68 సంవత్సరములుండగా భారతీయుల జీవన ఆయుర్దాయం 65 సంవత్సరాలుగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వము 1998 సంవత్సరములో తన ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులోని చివరి గ్రేడు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు అరవై సంవత్సరములుగా ఉంది.

పై విషయాల దృష్ట్యా మరియు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 యొక్క నిబంధనలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ జరిగిన మీదట అనుభవజ్ఞులైన ఉన్నత స్థాయి అధికారుల నైపుణ్యంతో కూడిన సేవలను వినియోగించు కోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము భావించింది. తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984ను తగువిధంగా సవరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తన ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును యాభై ఎనిమిది సంవత్సరముల నుండి అరవై సంవత్సరముల వయస్సుకు పెంచాలని నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయాన్ని అమలు చేయుటకు ఉద్దేశించబడినది.

నారా చంద్రబాబు నాయుడు,

ముఖ్యమంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

నారా చంద్రబాబు నాయుడు,
ముఖ్యమంత్రి.

కె. సత్యనారాయణరావు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.
(ఇన్‌చార్జ్).

Printed and Published by the Commissioner of Printng at Legislative Assembly Press, Hyderabad.
2014